

# నవభూమి

## తెలంగాణ అనుబంధం

24 అక్టోబర్,2024 గురువారం పేజీలు:10

www.epaper.navabhoomi.in


# ధాన్యం కొనుగోళ్లపై తుది నివేదిక రెడీ



- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన ఏర్పడిన మంత్రివర్గ ఉపసంఘం
- మంత్రివర్గ ఉపసంఘం చేసిన సిఫార్సులతో కూడిన తుది నివేదికను సీఎంకు అందజేత
- 26న మంత్రివర్గ సమావేశంలో ఆమోదానికి నిర్ణయం

**హైదరాబాద్, అక్టోబర్ 23, నవభూమి ప్రతినిధి-** ధాన్యం కొనుగోళ్లపై నివేదిక రెడీ, గురువారం రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అంద జేయనున్న మంత్రివర్గ ఉపసంఘం 26 న జరగనున్న మంత్రివర్గ సమావేశంలో ఆమోదానికి నిర్ణయం కీలక నిర్ణయాలు తీసుకోనున్న రాష్ట్ర ప్రభుత్వం సివిల్ సప్లైస్ భవన్ లో ఉమ్మడి నిజామాబాద్ ప్రజాప్రతినిధులతో సమీక్ష నిర్వహించిన ఉపసంఘం చపాల్గొన్న మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,దుద్దిళ్ల శ్రీధర్ బాబు,విప్ లక్ష్మణ్ కుమార్,ప్రభుత్వ సలహాదారులు పోచారం శ్రీనివాసరెడ్డి, మహమ్మద్ అలీ షబ్బీర్,పిసిసి అధ్యక్షుడు శాసనమండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్న శాసనమండలి సభ్యులు బల్మూరి వెంకట్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి,లక్ష్మికాంత రావు, పౌర సరఫరాల శాఖా కార్యదర్శి మరియు కమిషనర్ డి.యస్ చౌహాన్ తదితరులు వివరాలు వెల్లడించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లపై తుది నివేదికను మంత్రివర్గ ఉప సంఘం సిద్ధం చేసినట్లు రాష్ట్ర నీటిపారుదల పౌర సరఫ రాల శాఖామంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడిం చారు. మంత్రివర్గ ఉపసంఘం చేసిన సిఫారుసులతో కూడిన తుది నివేదికను గురువారం రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ నెల 26 జరుగు రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో చర్చించి ఆమోదింప జేయనున్నట్లు ఆయన వెల్లడించారు. బుధవారం సాయంత్రం హైదరాబాద్ ఎర్రమంజిల్ కాలనీలోని సివిల్ సప్లైస్ భవన్ లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రజాప్రతినిధులతో మంత్రివర్గ ఉపసంఘం సమీక్ష సమావేశం ననిర్వహించారు. నీటిపారుదల పౌర సరఫరాల శాఖా మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉపసంఘం సభ్యులు రాష్ట్ర శాసనసభ వ్యవహారాలు ఐటి,పరిశ్రమల శాఖామంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,విప్ లక్షన్ కుమార్, ప్రభుత్వ సలహాదారు లు మహమ్మద్ అలీ షబ్బీర్, పోచారం శ్రీనివాసా ండ్డి,శాసనమండలి సబ్యులు పిసిసి నేత మహేష్ కుమార్ గౌడ్ ,మరో శాసనమండలి సభ్యులు బల్మూరి వెంకట్,శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి,లక్ష్మీ కాంతారావు, పౌర సరఫరాల కార్యదర్శి కమిషనర్ డి.యస్ చౌహాన్,డైరెక్టర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 2024-25 ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు సంబంధించిన వివిధ అంశాలపై మంత్రివర్గ ఉపసంఘం చేసిన సిఫారసులతో కూడిన తుది నివేదికపై అక్టోబర్ 26న జరిగే కేబినెట్ సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన ఏర్పడిన మంత్రివర్గ ఉపసంఘం ధాన్యం కొనుగోలు పై బ్యాంకు గ్యారంటీ తో పాటు మిల్లింగ్ చార్జీలు పెంచడంవంటి అంశాలపై పలు సిఫార్సు లతో కూడిన నివేదికను రూపొందించినట్లు ఆయన వెల్లడించారు. మధ్యాహ్న భోజన పథకం ఎండిఎంహాస్టల్స్, ఐసిడిఎస్ వంటి పథకాల కింద పంపిణీ చేయడానికి సంబంధించి సన్నబియ్యంపై (10% పగిలిన బియ్యం) ఉన్న ఖర్చులను పెంచడంతో పాటు వ్యవసాయ శాఖ పాత్ర, ఎస్ డబ్ల్యూ సి ఏఎంసి గోదాముల్లో 10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వ చేయడంతో పాటు ధాన్యం నిల్వఉంచే సమయంలో 'డ్రైయేజ్' నష్టంపై ఉపసంఘం అధ్యయనం చేసినట్లు ఆయన తెలిపారు. పలుమార్లు సమావేశం అయిన ఉపసంఘం స్టేక్‌హోల్డర్లతో అనేక సమావేశాలు నిర్వహించి, పకు సిఫారసులతో కూడిన నివేదికను రూపొందించిందన్నారు. బ్యాంకు గ్యారంటీ తో పాటు మిల్లింగ్ ఛార్జీలు పెంపుదల, నిజామాబాద్ జిల్లాలోని ధాన్యం నిల్వ సామర్థ్యంపై సమీక్షించారు. వివిధ జిల్లాల నుండి అందుతున్న సమాచారం ప్రకారం 60.73 లక్షల ఎకరాల భూమిలో ధాన్యం సాగు చేయబడిందని 146.70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని అంచనా వేస్తున్నట్లు ఆయన చెప్పారు. 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఇందులో 30 లక్షల మెట్రిక్ టన్నులు దొడ్డు దాంతం మరియు 50 లక్షల మెట్రిక్ టన్నులు సన్న రకం ధాన్యం సేకరించేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు మంత్రి ఉత్తమ్ తెలిపారు. ఈ ఖరీఫ్ సీజన్ నుండి రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం ధాన్యానికి క్వింటాల్‌కు మద్దతు ధర తో పాటు అదనంగా 500 రూపాయల బోనస్ ను అందజేయనున్నట్లు ఆయన పునరుద్ఘాటించారు. సన్న రకం ధాన్యం నిల్వలకు గాను ప్రత్యేకంగా గోదాముల ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేశామన్నారు. సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం అందిస్తున్న 500 రూపాయల బోనస్ ను ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దే నేరుగా రైతుల ఖాతాల్లో పడే విదంగా ఫైనాన్స్ డిపార్ట్మెంట్‌కి చెందిన ఈ-కుబేర్ ప్లాట్‌ఫారమ్ ద్వారా జమ చేసే ఏర్పాట్లు చేశామన్నారు.ధాన్యం కొనుగోళ్ళకు ప్రభుత్వం అందించే మద్దతు ధరతో పాటు అదనంగా చెల్లించే బోనస్ పై రైతుల్లో అవగాహన పెంపొందించేందుకు గాను గోడపత్రికలు ముద్రించి రైతులకు చేరేవిదంగా చర్యలు తీసుకున్నామన్నారు. మొత్తం 7,248 పచ్చి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రాంభించబోతున్నట్లు ఆయన తెలిపారు. అందులో 2,539 కేంద్రాలలో ఇప్పటికే కొనుగోళ్లు ప్రారంభమయ్యాయన్నారు. దాన్యంకొనుగోలు కేంద్రాలలో రవాణా మౌలిక సదుపాయాల ఏర్పాట్లు చేయబడ్డాయన్నారు. తేమని కొలిచే పరికరాలు, తూకం యంత్రాలు, టార్పాలిన్లు, ధాన్యం శుభ్రం చేసే పరికరాలు, డ్రయర్లు,తాలును తొలగించే పరికరాలతో పాటుగా సన్నరకం ధాన్యాన్ని గుర్తించడానికి వీలుగా డయల్ కాలిపర్లు వంటి అవసరమైన మౌలిక వసతులను సనకూర్చుతున్నట్లు ఆయన తెలిపారు. అంతే గాకుండా ధాన్యం కొనుగోలుకు సరిపడా గన్నీ బ్యాగ్‌లు అందుబాటులో ఉంచామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తాగునీరు ఆశ్రయం వంటి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ధాన్యం కొనుగోలుకై సరిపడా సిబ్బంది,ఎప్పటికప్పటికి కొనుగోలు ఎంట్రీకి గాను ట్యాబ్ లతో పాటు పుస్తకాలు మరియు హమాలీ సేవలను విరివిగా వినియోగించుకునేందుకు వీలుగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ధాన్యం కొనుగోలుపై రైతులు ఎటువంటి ఇబ్బందులకు గురి కాకుండా ఉండేందుకు గాను ఎప్పటికప్పుడు ఆయా జిల్లాల కలెక్టర్లు ఆధ్వర్యంలో అధికారుల బృందాలు పర్యవేక్షిస్తుంటాయాన్నారు.

# ఫ్లైఓవర్ల నిర్మాణం వేగవంతం చేయాలి

- గ్రేటర్ కషనర్ ఇలంబర్తి ఆదేశాలు
- గచ్చిబౌలిలో పర్యటించిన ఉన్నతాధికారులు





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, అక్టోబర్ 22:** జిహెచ్ఎంసి నూతన కమీషనర్ ఇలంబర్తి శేరిలింగంపల్లి జోన్‌లో తొలిసారిగా బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా గచ్చిబౌలిలో నిర్మిస్తున్న శిల్పా లేఔట్ ఫ్లైఓవర్ ఫేజ్-2 పనులను హెచ్ఎండీఏ కమీషనర్ సర్ఫరాజ్ అహ్మద్, జిహెచ్ఎంసి ప్రాజెక్ట్ విభాగం సీఈ దేవానంద్, శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఆర్.ఉపేందర్ రెడ్డిలతో కలిసి నూతన కమీషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఓఆర్ఆర్ నుండి కొండాపూర్ వరకు కొనసాగుతున్న పనులను, తొలగించాల్సిన విద్యుత్ స్తంభాలు, విస్తరించాల్సిన రహదారులను చూశారు. అనంతరం కమీషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ ఫ్లైఓవర్ నిర్మాణ పనులు మరింత వేగవంతం చేయాలని సూచించారు. నిత్యం ట్రాఫిక్‌తో ఉండే కీలక రహదారిపై ఈ పనులు జరుగుతున్నందున జాప్యం చేయవద్దని, కాంట్రాక్టర్ త్వరితగతిన పూర్తి చేసేలా కృషి చేయాలని ఆదేశించారు. రహదారి విస్తరణకు ఆటంకంగా ఉన్న విద్యుత్ స్తంభాలు, కేబుళ్ల మార్పులో సంబంధిత శాఖ నుంచి యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. ర్యాంపు నిర్మాణం నిమిత్తం తాత్కాలిక రహదారి నిర్మాణానికి విద్యుత్ కేబుళ్ల మార్పుతో ముడిపడి ఉన్నందున అధికారులు పనులను వేగవంతం చేయాలని కమీషనర్ ఇలంబర్తి స్పష్టం చేశారు. పై వంతెన నిర్మాణ పనులను అధికారులు ఎప్పటికపుడు పర్యవేక్షిస్తూ పురోగతి సాధించేలా చర్యలు చేపట్టాలని చెప్పారు. కూడళ్ల అభివృద్ధి సుందరీకరణ పనులతో పాటు సర్వీసు రహదారుల నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలని కమీషనర్ ఇలంబర్తి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీజీఎస్పీడీసీఎల్ అధికారులు, జోన్ అధికారులు పాల్గొన్నారు

# జిల్లా కలెక్టర్లకు బీసీ కమిషన్ సూచనలు

**హైదరాబాద్, అక్టోబర్ 23, నవభూమి ప్రతినిధి-** బీసీ కమిషన్ ఈరోజు రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వర్చువల్ సమావేశాన్ని నిర్వహించి బహిరంగ విచారణ కోసం కమిషన్ యొక్క జిల్లాల పర్యటనలకు సంబంధించి సూచనలను జారీ చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల నిర్ణయానికి సంబంధించిన అభ్యర్థనలు, సూచనలు అభ్యంతరాలను వినడానికి బహిరంగ విచారణ నిర్వహణ కోసం కమిషన్ 17.న నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. బహిరంగ విచారణలు 28.10.2024 నుండి 13.11.2024 వరకు పూర్వపు (10) జిల్లా ప్రధాన కేంద్రాలలో వేర్వేరు తేదీలలో నిర్వహించబడుతాయి. విచారణల గురించి విస్తృత ప్రచారం ఇవ్వాలని సజావుగా ఉద్దేశ్యం నెరవేరే విధంగా నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని కమిషన్ అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించింది. బహిరంగ విచారణ వేదికల లభ్యత అనుకూలత గురించి కమిషన్ ఆరా తీసింది. ఇంకా,



విచారణలను వ్యవస్థీకృత పద్ధతిలో నిర్వహించడానికి హెల్ప్ డెస్క్, రిజిస్ట్రేషన్ డెస్క్, సెక్రటేరియల్ డెస్క్ మొదలైన వివిధ బృందాలను ఏర్పాటు చేయాలని కమిషన్ కలెక్టర్లకు సూచించింది. ఈ సమావేశంలో బీసీ కమిషన్ తరఫున ఛైర్మన్ శ్రీ. జి. నిరంజన్, సభ్యులు శ్రీ రాపోలు జయప్రకాష్, శ్రీ తిరుమలగిరి సురేందర్, శ్రీమతి బాల లక్ష్మీ రంగు, సభ్య కార్యదర్శి శ్రీమతి బి. బాల మాయ దేవి, ఐ ఏ ఎస్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలను ఆదుకుంటున్న ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి





**అక్టోబర్ 23 నవభూమి ప్రతినిధి:** రాయపర్తి మండలంలోని పెరికేడు గ్రామానికి చెందిన ఊగ వెంకటమ్మ ఇటీవల కాలంలో మృతిచెందంగా అదేవిధంగా కొండాపూర్ గ్రామానికి చెందిన కూరపాటి ప్రభాకర్ ఇటీవల కాలంలో మృతి చెందడం జరిగింది.రాయపర్తి మండలంలోని రెండు గ్రామాల నిరుపేద కుటుంబాలను ఆదుకోవాలని ఉద్దేశంతో నిత్యవసర సరుకులు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ కార్యకర్త వల్లాల సుధాకర్ ద్వారా పంపిణీ చేయించిన చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో , పిరికేడు కొండాపూర్ గ్రామాలకు చెందిన కొండ యాకయ్య, నాగరాజు, రాధారపు రాజు, కూరపాటి ప్రభాకర్, ఎండి ఖదీర్, సదానందం, రామ్మూర్తి, ఐలయ్య, మహేందర్, ఇరు గ్రామాలకు చెందిన పెద్దమనుషులు యువజన నాయకులు పాల్గొనడం జరిగింది.

## జడ్చర్ల ఆశ్రమం శ్రీ సత్యేశ్వర సేవ ఆశ్రమం వారి మరో మైలు రాయి



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** జడ్చర్ల శ్రీ సత్యేశ్వర సేవ ఆశ్రమం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనాధ మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో బుధవారం మరొక మైలురాయిని చేరింది. గత మూడు నెలల క్రితం ఆశ్రమానికి చేరుకున్న హైమావతి అనే యువతి ఇప్పుడు కోలుకొని వారి స్వగ్రామం షాద్నగర్ అని తెలుపగా జడ్చెర్ల సీఐ ఆది రెడ్డి గారి అనుమతితో వారిని వారి కుటుంబ సభ్యులకు అప్పచెప్పడం జరిగింది. మతిస్థిమితం కోల్పోయి బాలనగర్ వద్ద రోడ్డుపై తిరుగుతూ ఎంతో దయనీయమైన స్థితిలో ఉన్న ఆమెను ఆశ్రమ నిర్వాహకులు చిత్తనూరి ఈశ్వర్ ఆశ్రమానికి చేర్చి, ఆమెకు చికిత్స అందించి నేడు వారి కుటుంబ సభ్యులకు అప్పజెప్పడం జరిగింది. గత 7 సంవత్సరాల నుండి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో శ్రీ సత్యేశ్వర సేవ ఆశ్రమం వారు ఇప్పటి వరకు ఆశ్రమానికి చేరుకున్న 110 మందిని వారి కుటుంబ సభ్యులకు అప్పజెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చిత్తనూరి రామకృష్ణ, అశ్రమ సిబ్బంది రాములు, రవి, మని, చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కొండోజు నరసింహాచారికి ఆత్మీయ సమ్మేళనం

**కాటారం,అక్టోబర్ 23 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో ఓం విశ్వకర్మ టీవీ న్యూస్ ఛానల్ ఎండి విశ్వకర్మ జాతి సేవకుడు కొండోజు నరసింహచారికి విశ్వ బ్రాహ్మణులు ఘన స్వాగతం పలికి,శాలువా తో సన్మానం చేశారు.పేద విశ్వకర్మ ల పట్ల సేవ చేస్తూ,విశ్వకర్మ వృత్తి దారులు ఎదుర్కుంటున్న సమస్యల పట్ల వారికి అండగా ఉంటూ,వారి సమస్యలు పరిస్కారం అయ్యేంత వరకు,ఈ కొండోజు మీ వెంటనే వెన్నంటి ఉంటాడని అన్నారు.కొండోజు అభిమానులు కాటారం లో విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా అధ్యక్షులు కొండపర్తి శ్రీనివాసాచారి నివాసంలో కొండోజు కు ఘన స్వాగతం పలికి శాలువతో సన్మానం చేసారు. కొండోజు నరసింహచారి మాట్లాడుతూ విశ్వకర్మ జాతీయులు ఐకమత్యంతో కలిసి కట్టుగా ఉండాలని ఒక్కరికి సమస్య వస్తే అందరూ కలిసి సంఘటితంగా కావాలని అన్నారు.విశ్వకర్మ వృత్తి లేవని మనోధైర్యం కోల్పోయి ఆత్మ హత్యలు చేసుకోవద్దని ఆయన అన్నారు.సమస్యలు ఏమైనా ఉంటే నా దృష్టికి తీసుక రావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొండపర్తి శ్రీనివాసాచారి,మండల అధ్యక్షులు జనార్దన్ చారి, వంగల దేవేంద్రాచారి,



విశ్వనాథుల రమేష్ చారి, అందే భాస్కర్ చారి,కట్ట కొటేశ్వర చారి,బ్రహ్మాచారి, బస్వచారి, రమణాచారి, పూసాల గణపతి,రాంప్రసాద్, విజయగిరి రమేష్,ఓదెల సదానంధం, రంగు శ్రీనివాస్, కొండపర్తి రమేష్, కాగితపు సత్యనారాయణ, ఓదెల చంద్రయ్య, బోనాల వెంకటేష్, పాల్గొన్నారు.

# జెండాలు వేరైనా అజెండా అభివృద్ధే కావాలి

- ఎన్నికల్లో గెలిచేవరకే రాజకీయాలు చేయాలి
- జడ్చర్ల సమగ్రాభివృద్ధి కోసం అందరూ కలిసి రావాలి
- అమృత్ శంకుస్థాపనలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పిలుపు





**జడ్చర్ల, అక్టోబర్ 23,(నవభూమి న్యూస్ ప్రతినిధి):-** ఎన్నికల్లో గెలిచేవరకే రాజకీయపార్టీలను గురించి మాట్లాడాలని, గెలిచాక పార్టీలకు అతీతంగా అందరూ అభివృద్ధి కోసం కలిసి రావాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి కోరారు. జెండాలు వైరైనా అందరి అజెండా జడ్చర్ల అభివృద్ధే కావాలని పిలుపు నిచ్చారు.జడ్చర్ల పట్టణంలో తాగునీటి సౌకర్యాన్ని మెరుగుపర్చడం కోసం రూ.47 కోట్లతో చేపట్టిన అమృత్ పథకానికి బుధవారం అనిరుధ్ రెడ్డి శంకుస్థాపన చేసారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, జడ్చర్లలో తాగు నీటి కొరత ఉందనే విషయం తన దృష్టికి కూడా వచ్చిందని చెప్పారు. మిషన్ భగీరథ పథంలో తరచుగా తలెత్తున్న సాంకేతిక సమస్యలతో తాగు నీటి సరఫరాకు అంతరాయాలు ఏర్పడుతున్నాయని,ఇటీవల దసరా పండుగ సమయంలోనూ పట్టణ వాసులు తాగునీటి కోసం ఇబ్బందులు పడ్డారని తెలిపారు. మిషన్ భగీరథ పథకంలో మోటార్లు మారిస్తే తప్ప నీటి సరఫరా మెరుగుపడదని, దాని కోసం కావాల్సిన రూ.3 కోట్లు మంజూరు చేయాల్సిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రిని కూడా కోరామన్నారు. ప్రస్తుతం జడ్చర్లలో రూ.47 కోట్లతో అమలు చేస్తున్న అమృత్ పథకంలో రూ.20 కోట్లు కేంద్ర ప్రభుత్వానివి కాగా రూ.27 కోట్లు రాష్ట్ర ప్రభుత్వానివని వివరించారు. ఈ పథకంలో భాగంగా 56 కి.మీ. పొడవైన తాగు నీటి పైప్ లైన్లను ఏర్పాటు చేస్తారని, ఎర్రగుట్ట, నిమ్మబావిగడ్డ, సిగ్నల్ గడ్డ, క్లబ్ రోడ్, బ్రహ్మంగారి గుడి, జాతీయ రహదారి సమీపాల్లో 5 లక్షల నుంచి 15 లక్షల లీటర్ల నీటి సామర్థ్యం కలిగిన ట్యాంకులను నిర్మిస్తారని అనిరుధ్ రెడ్డి వివరించారు. దీనివల్ల జడ్చర్ల పట్టణంలో 58 లక్షల లీటర్ల తాగు నీటి సామర్థ్యం పెరుగుతుందన్నారు. పట్టణంలో మొత్తం 7954 నల్లాల ద్వారా ఈ నీటిని ప్రజలకు అందిస్తారని చెప్పారు.రాబోయే వేసవి నాటికి ఈ పనులన్నీ పూర్తవుతాయని, దీంతో జడ్చర్లలో తాగు నీటి సమస్య శాశ్వితంగా తీరిపోతుందని అభిప్రాయపడ్డారు. ఇది కాకుండా జడ్చర్ల పట్టణంలో వర్షపు నీటిని మళ్లించే డ్రైన్లు, 27 వార్డుల్లోనూ సిమెంటు రోడ్ల నిర్మాణానికి రూ.22 కోట్లు ఇటీవలే మంజూరు చేయించిన విషయాన్ని ఆయన గుర్తు చేసారు. ఈ పనులన్నింటినీ ఓపెన్ టెండర్ల ద్వారానే పూర్తి చేయించడం ద్వారా వాటిలో నాణ్యత తగ్గకుండా చూస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో జడ్చర్ల మున్సిపాల్టీకి కోట్లాది రుపాయలు మంజూరైనట్లు జీవోలు వచ్చినా వాటికి సంబంధించిన పనులు మాత్రం జరగలేదని విమర్శించారు. ప్రస్తుతం మంజూరైన నిధులు కాకుండా మరో రూ.70 కోట్ల పనులు మంజూరుకు సంబంధించిన దస్త్రం ప్రభుత్వ పరిశీలనలో ఉందని ఈ నిధులు కూడా వస్తే జడ్చర్లను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. కాగా ఎన్నికల్లో గెలిచే వరకే ఎవరైనా రాజకీయాల గురించి చూసుకోవాలని, గెలిచిన తర్వాత తమ పార్టీ జెండా ఏదైనా అందరి అజెండా కేవలం అభివృద్ధి మాత్రమే కావాలని అనిరుధ్ రెడ్డి అభిప్రాయపడ్డారు. జడ్చర్లను సమగ్రంగా అభివృద్ధి చేయడానికి అన్ని పార్టీల నాయకులు కలిసి రావాలని ఆయన పిలుపు నిచ్చారు. తమ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలకు కూడా నియోజకవర్గ అభివృద్ధి కే ప్రాధాన్యత ఇవ్వాలని తాను కోరుతున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల మున్సిపల్ ఇంచార్జ్ ఛేర్పర్సన్ సారికా రాంమ్మోహన్, పలువురు కౌన్సిలర్లు, పబ్లిక్ హెల్త్ డిఇఇ మల్లేష్, మెఘా ఇంజనీరింగ్ సంస్థకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.



# పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్





**కాటారం,అక్టోబర్ 23 నవభూమి ప్రతినిధి:** కాటారం మండల కేంద్రంలోని గారెపల్లి లో బుధవారం రోజున మంథని మాజీ ఎమ్మెల్యే పుట్టా మదూకర్ ఇటీవల అకాల మరణం చెందిన వారి కుటుంబాలను బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలసి పరార్శించారు.మొదటగా గారెపల్లి చౌరస్తా లో కిరాణా వ్యాపారి అయిన మాదారపు రమేష్ మంగళవారం రోజున గుండె పోటుతో అకాల మరణం చెందడంతో వారి స్వగృహానికి వెళ్లి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలియ జేసారు.అనంతరం 15 రోజుల క్రితం బైక్ యాక్సిడెంట్ లో మరణించిన సింగణవేన బాపు వాళ్ళ ఇంటికి వెళ్లి ఆకస్మిక మరణం చెందిన బాపు కుమారుడు సుందర్ చిత్ర పటానికి నివాళులు అర్పించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఇరువురి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని నింపాడు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి జోడు శ్రీనివాస్, రామిళ్ళ కిరణ్,ఊర వెంకటేశ్వరరావు,పంతకాని సదువలి,గాలి సదువలి,తైనేని సతీష్,జక్కు శ్రావణ్,ఉప్పు సంతోష్,నరివెడ్డి శ్రీనివాస్, గుండ్లపల్లి అశోక్, గంట సమ్మయ్య,జిమ్ముడ సమ్మయ్యలు పాల్గొన్నారు.

# ఏడుపాయల హుండీ ఆదాయం రూ.39.91 లక్షలు



**పాపన్నపేట అక్టోబర్23 నవభూమి:** పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ వన దుర్గాభవానీ మాతా ఆలయం హుండీ ఆదాయం రూ.39,91,361 వచ్చినట్లు కార్యనిర్వాహణాధికారి చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం దేవాదాయ, ధర్మాదాయ శాఖ హుండీ ఇన్చార్జ్ సుధాకర్ రెడ్డి సహాయ కమిషనర్ సమక్షంలో భ్రమరాంభిక సేవా సమితి సభ్యుల ఆధ్వర్యంలో గోకుల్ షెడ్ లో హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. 83 రోజుల అనంతరం నిర్వహించిన లెక్కింపులో మిశ్రమ బంగారు, వెండి కానుకలతో పాటు నగదు రూ.39,91,361 ఆదాయం సమకూరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయం సిబ్బంది పాల్గొన్నారు. పాపన్నపేట పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# బిజెపి సభ్యత్వ నమోదుతో మోదీ పాలనకు భారీ మద్దతు

■ **రాష్ట్ర బిజెపి నాయకులు మురళీధర్ గౌడ్**

**నర్సాపూర్ నవభూమి:** కొల్చారం మండలం పోతంశెట్టి పల్లి గ్రామంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా బిజెపి రాష్ట్ర నాయకులు మురళీధర్ గౌడ్ , మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ పోతంశెట్టిపల్లి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ గ్రామ ప్రజల చేత బిజెపి సభ్యత్వం చేయించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు నరేంద్ర మోదీ యొక్క సంక్షేమ పథకాలను వివరించడం జరిగింది,స్వచ్ఛందంగా ప్రజలు బిజెపి సభ్యత్వ నమోదులో పాల్గొంటున్నారని అన్నారు, ఈ కార్యక్రమంలో నర్సాపూర్ అసెంబ్లీ కన్వీనర్ రమణ రావు , మెదక్ జిల్లా ఓబీసీ అధ్యక్షులు గడ్డం కాశీనాథ్ , మెదక్ పట్టణ బిజెపి అధ్యక్షులు నాయిని ప్రసాద్, కొల్చారం మండల బిజెపి అధ్యక్షులు పాతురి దయాకర్ గౌడ్ , నర్సాపూర్ నియోజకవర్గ సభ్యత్వ ఇంచార్జ్ సుదర్శన్ గారు, మండల ప్రధాన



కార్యదర్శి గుండు నాని ,మండల కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు నాయికోటి మహిపాల్ , గ్రామ బూత్ అధ్యక్షులు పట్టణ మహేష్, కడిగే భాస్కర్, గ్రామ బిజెపి నాయకులు గురూజై, చిరంజీవి, ప్రవీణ్, ఐలేష్, కృష్ణ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

■ **ఎంపీడీఓ కుసుమ.మాధురి**

**కల్వకుర్తి,ఆమనగల్,అక్టోబర్ 23,(నవభూమి న్యూస్ కల్వకుర్తి ప్రతినిధి):-** ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని ఎంపీడీఓ కుసుమ. మాధురి కోరారు.బుధవారం మేడిగ డ్డ తండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ప్రాథమిక పాఠశాలను స్థానిక ఏం.ఈ.ఓ పాండు తో కలిసి ఎంపీడీఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో రికార్డులు,మధ్యాహ్న భోజనం, విద్యార్థులకు అందుతున్న బోధన సౌకర్యాలను ఎంపీడిఓ పరిశీలించారు.విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించేలా వారిని పాఠ్యాంశాల్లోని ప్రశ్న లను అడిగారు.ప్రభుత్వం సమకూర్చిన దుస్తులు, పాఠ్యపుస్తకాలు వివరాలను హెచ్ఎం స్వప్న ని అడిగి తెలుసుకొన్నారు.అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతు,విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన చేసి ఉత్తమ ఫలితాలను సాధించాలని కోరారు.హరితహారంలో మొక్కలు నాటడం,నీటి ఆవశ్యకత,పరిసరాల పరి శుభ్రత తదితర విషయాలను విద్యార్థులకు



అవగాహన కల్పించి,చైతన్యం నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సంతోషి మరియు కార్యదర్శి వెంకటయ్య. విజయ్ రాథోడ్ పాల్గొన్నారు

# రోడ్డు కిరువైపులా పిచ్చి మొక్కల గుంపు పొదలు తొలగింపు

■ **అనపర్తి రమేష్, మంతెన సమ్మయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల పర్యవేక్షణలో**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 23 (నవభూమి):**భీమారం మండల కేంద్రంలోని ఆరెపల్లి గ్రామ శివారు నుండి పోచమ్మ చెట్టు అవతలి వైపు పంచాయతీ రాజ్ రోడ్ కి ఇరువైపులా ఏపుగా పెరిగిన గుంపు పొదలు పిచ్చి మొక్కలు విచ్చలవిడిగా పెరిగి వచ్చిపోయే వాహనాల ప్రయాణికులకు దారి కనపడక ప్రమాదాలు జరిగే పరిస్థితి నెలకొంది. ఈ విషయం ఆరెపల్లి గ్రామపంచాయతి స్పెషల్ ఆఫీసర్ భీమారం స్థానిక తహసీల్దార్ ఎమ్. సదానందం దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించి ట్రాక్టర్ సహాయంతో పొదలను తొలగించి రోడ్ గుండా వెళ్లే వాహనాల ప్రయాణికులకు ఇబ్బందులు కలుగకుండా అలాగే ప్రమాదాలకు తావివ్వకుండా చూడాలని తెలియజేశారు. ఈ సందర్భంగా, ఆరెపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు అనపర్తి. రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంతెన. సమ్మయ్య ల పర్యవేక్షణలో



ఫ్రంట్ బ్లెడ్ ట్రాక్టర్ ద్వారా పిచ్చి మొక్కల పొదలు తొలగించడం జరుగుతుందని నాయకులు తెలిపారు. వాహనదారులు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు.

# రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయి

■ **దేశవ్యాప్తంగా మెరుగైన భద్రతా చర్యలను తీసుకోవాల్సి వుంది: డాక్టర్ కె. సుధీర్ కుమార్ రెడ్డి,చీఫ్ ఆర్థోపెడిక్, జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్**

**ఖైరతాబాద్ , అక్టోబరు 23( నవభూమి ప్రతినిది)-** భారతదేశం అంతటా రోడ్డు ప్రమాదాల సంఖ్య గణనీయంగా పెరుగుతుండటంతో పాటుగా ప్రజారోగ్య సమస్యగా పరిణమిస్తుంది. ఒక్క 2022లోనే దేశంలో 461,312 రోడ్డు ప్రమాదాలు నమోదయ్యాయి. వీరిలో 1,68,491 మరణించారు. అంతకు ముందు సంవత్సరంతో పోలిస్తే ప్రమాదాలు 12%, మరణాలు 9% పెరిగాయి. ఈ ప్రమాదానంతర పరిణామాలు లెక్కలేనన్ని ఉంటాయి. వ్యక్తులు దీర్ఘకాలిక వైకల్యం బారిన పడితే , కుటుంబాలు ఊహించలేని నష్టాన్ని ఎదుర్కోవాల్సి వస్తుంది. హైదరాబాద్‌లోని ల్యాండ్‌మార్క్ హాస్పిటల్స్ అండ్ సెంచరీ హాస్పిటల్‌లో చీఫ్ ఆర్థోపెడిక్ , జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్ డాక్టర్ కె. సుధీర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,ప్రతిరోజూ ఎమర్జెన్సీ రూమ్‌లలో, ట్రాఫిక్ ప్రమాదాల కారణంగా ప్రాణాంతక గాయాలు, వైకల్యాలు, ప్రాణాలు



కోల్పోతున్న వ్యక్తులను చూస్తుంటాము. రోడ్డు భద్రత అనేది కేవలం ట్రాఫిక్ చట్టాలను అనుసరించడం కంటే చాలా ఎక్కువ. తీవ్రమైన ప్రమాదాల నుండి బయటపడిన వారు కోలుకోవటానికి సుదీర్ఘ కాలం పట్టవచ్చు. బాధితులు మరియు వారి కుటుంబాలపై మానసిక ప్రభావాలు సంవత్సరాల తరబడి కొనసాగుతాయి, ఇది రహదారి భద్రతపై అవగాహన పెంచుకోవాల్సిన ఆవశ్యకతను మరింత నొక్కి చెబుతుంది.” అని అన్నారు. రోడ్డు భద్రతా ప్రమాణాలను అనుసరించటం వల్ల ప్రమాదాల ఫ్రీక్వెన్సీ, తీవ్రత రెండింటినీ గణనీయంగా తగ్గించవచ్చు. సీటు బెల్టులు మరియు హెల్మెట్‌లు ధరించడం, ట్రాఫిక్ సిగ్నల్‌లను అనుసరించడం, ఏకాగ్రత రహిత డ్రైవింగ్‌ను నివారించడం మరియు రోడ్డుపై ఓపికగా ఉండటం వంటి సాధారణ చర్యలు లెక్కలేనన్ని ప్రాణాలను రక్షించగలవు.

# నూతన ఎస్పైకి శుభాకాంక్షలు తెలియజేసిన ప్రెస్ క్లబ్ సభ్యులు





**మంచిర్యాల జిల్లా అక్టోబర్ 23 (నవభూమి):** భీమారం మండలం నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన కే.శ్వేతను స్థానిక ప్రెస్ క్లబ్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్సై కే.శ్వేత మాట్లాడుతూ అధికారులకు ప్రజలకు సమన్వయకర్తలుగా, ప్రజల సమస్యలు పరిష్కరించే వారదులుగా ఉండాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సాయిని శ్రీకాంత్, గౌరవ అధ్యక్షుడు పోగుల మల్లేష్, ఉపాధ్యక్షుడు కాసిపేట రవి, జనరల్ సెక్రెటరీ గొల్లపల్లి మహేష్, జాయింట్ సెక్రెటరీ నూతి నాగరాజు, కోశాధికారి నంది శివ కుమార్,కార్యవర్గ సభ్యులు మంత్రి గజానంద్, నాంపల్లి చంద్రశేఖర్, కృష్ణమూర్తి లు పాల్గొన్నారు.

# నర్సరీ ప్లాంట్‌ను పరిశీలించిన ఎంపీడీఓ కుసుమ, మాధురి



**కల్వకుర్తి,అక్టోబర్ 23, నవభూమిప్రతినిధి:-** కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు మండలం మేడిగడ్డ తాండ గ్రామపంచాయతీలో గల నర్సరీ ప్లాంట్ ను బుధవారం ఎంపీడీఓ కుసుమ.మాధురి సందర్శించి పరిశీలించారు,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హరితహారం మొక్కలు హరితహారం లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు ఉండాలని పంచాయతీ కార్యదర్శి కి సూచించారు. నర్సరీలో మొక్కల సంరక్షణ సక్రమంగా నిర్వహించాలని,నర్సరీలో పెరుగుతున్న పిచ్చి మొక్కలన్నిటిని తొలగించి మొక్కల పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. మొక్కలను సంరక్షించితే అవి మనల్ని రక్షిస్తాయని తెలిపారు.మొక్కలను పెంచడం వలన అవి చెడువాయువును ఆకర్షించి స్వచ్ఛమైన ఆక్సిజన్ విడుదల చేస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏ.ఈ వాగ్దేవి,పంచాయతీ కార్యదర్శి వెంకటయ్య,ఫీల్డ్ అసిస్టెంట్ రవీందర్. విజయ్ రాథోడ్ పాల్గొన్నారు

# గజలక్ష్మి అమ్మవారి కటాక్షంతో అష్టైశ్వర్యాలు పొందాలి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ (నవభూమి ప్రతినిధి)** డివిజన్ లిటిల్ స్టార్ స్కూల్స్ గ్రౌండ్ నందు ఒరిస్సా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గజలక్ష్మి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి. వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ అమ్మవారి కృపాకటాక్షాలతో ప్రజలంతా సుఖ సంతోషాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, , నీలు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు ముదిరాజుల వృత్తి చేపల వేట

- జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం
- కులగణనలలో భాగంగా తెలుగు ముదిరాజులు తమకు చేపల వేటగా నమోదు చేసుకోవాలి
- మత్స్యకారుల సంఖ్య బలం ఎంతుందో పూర్తి సమాచారం ప్రభుత్వానికి తెలుస్తుంది
- ముదిరాజులకు విద్య ఉద్యోగాల్లో అన్యాయం జరుగుతూ వస్తుంది
- నాగర్ కర్నూలు జిల్లా డిఎఫ్ సిఎస్



**నాగర్ కర్నూల్,అక్టోబర్ 23,(నవభూమి న్యూస్ కల్వకుర్తిప్రతినిధి):-** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం (డి ఎఫ్ సి ఎస్) అధ్యక్షులు ఉపాధ్యక్షులు డైరెక్టర్లు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జన కుల గణన కార్యక్రమాన్ని తెలుగు ముదిరాజ్ కులస్తులు సంపూర్ణంగా వినియోగించుకోవాలని,అధికారులు ఇంటింటా వివరాల సేకరణ సమయంలో తెలుగు ముదిరాజ్ కులస్తులు తమ ప్రధాన వృత్తి అయిన చేపల వేటగా నమోదు చేసుకోగలరని నాగర్ కర్నూల్ జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం తరఫున పిలుపునివ్వడం జరిగింది, ఇలా మన వృత్తి చేపల వేట అని చేసుకోవడం వలన మన కుల జనాభా ఎంతమంది ఈ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు అనే విషయము ప్రభుత్వ దృష్టికి చేరుతుంది, అందువల్ల మత్స్యకారుల సంఖ్యాబలం ఎంత ఉందో అది పూర్తి సమాచారం ప్రభుత్వానికి తెలుస్తుంది,ఈ విషయాన్ని గ్రామస్థాయిలో మత్స్యకార కుటుంబాలకు చేరే విధంగా విద్యావంతులు,ఉద్యోగులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు యువత అవగాహన కల్పించాలని, అన్ని ప్రసార మాధ్యమాలలో ప్రచారం చేయాలని, గ్రామస్థాయిలో మీటింగ్లు ఏర్పాటు చేసి తప్పనిసరిగా మన కులవృత్తి చేపల వేట / మత్స్యకారులము అని వ్రాయించి నమోదు చేసుకోవాలని అందరికీ తెలియజేయాలని కోరడమైనది.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నప్పుడు నాడు 1975 వెనుకబడిన తరగతులు ఏ బి సి డి వర్గీకరణ జరిగిన నాటి నుంచి నేటికీ దాదాపు 50 సంవత్సరాలు కావస్తున్న రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్లలో విద్యా ఉద్యోగాలు రాజకీయంగా ఆర్థికంగా ముదిరాజులకు అన్యాయం జరుగుతూ వస్తుంది, అప్పటి గౌరవ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముదిరాజ్ తెలుగు కులస్తులను జీవో నెంబర్ 15 /2009 ప్రకారం బీసీ డి నుండి బిసి ఏలోకి మార్చడం జరిగింది, కానీ దానిపై గౌరవ హైకోర్టు నుండి స్టే రావడంతో ఆ జీవో అమలుకు నోచుకోలేక పోయిందన్నారు.ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో ముదిరాజ్ కు నాలుగు హామీలు ఇవ్వడం జరిగినది, తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నాలుగు హామీల్లో ప్రధానమైనది బిసి-డి నుండి బీసీ ఏలోకి మారుస్తామని చెప్పడం జరిగినది, నాడు ముఖ్యమంత్రి గౌరవ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ముదిరాజులను బీసీడీ నుంచి ఏలోకి మార్చడం జరిగినది, అదే కాంగ్రెస్ ప్రభుత్వం నేడు తెలంగాణలో అధికారంలో ఉన్నది కాబట్టి గౌరవ ముఖ్యమంత్రివర్యులు ఏనముల రేవంత్ రెడ్డి తెలుగు ముదిరాజు కులస్తులపై దయవుంచి వారు ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన హామీని నిలబెట్టుకొని తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద సామాజిక వర్గమైన 13.8% ఉన్న ముదిరాజ్ కులాస్తులను బీసీఏలోకి మార్చి మా న్యాయమైన కోరికను నెరవేరుస్తారని నమ్ముతున్నాము.ఈ కార్యక్రమంలో డి ఫ్ సి స్ అధ్యక్షులు వాకిటి ఆంజనేయులు, ఉపాధ్యక్షులు తుమ్మల అల్లోజి, డైరెక్టర్స్, ఆజమోని నరసింహ,భీమనమోని వెంకటయ్య, ఆవుల ఈశ్వర్, బొమ్మసాని సత్యనారాయణ, గొడుగు బాల్ చందర్, పిట్టల నరేష్, మస్కూరి బంగారయ్య బజారు మంజుల రాముడు, గంటరావుపల్లి సొసైటీ అధ్యక్షులు బాబు, నర్సాయిపల్లి సొసైటీ నాగరాజు,తిరుమలగిరి అధ్యక్షులు తిరుపతయ్య,కొల్లాపూర్ సొసైటీ అధ్యక్షులు సుధాకర్,పసుపుల సొసైటీ అధ్యక్షుడు వెంకటయ్య,కోడేరు సొసైటీ అధ్యక్షుడు లక్ష్మయ్య, సంజీవపురం సైదులు అధ్యక్షులు, వనపట్ల సహదేవుడు అధ్యక్షులు నాగర్ కర్నూల్ జిల్లా ఫోటోగ్రాఫర్ జిల్లా సంఘం కోశాధికారి గూళ్ళ చెన్నకేశవులు సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చెరుకుకు మద్దతు ధర అందించాలి

- చక్కర కర్మాగారాలు యజమాన్యాలు రైతులకు సహకరించాలి
- చక్కర కర్మాగార యజమాన్యాలు రైతు సంఘాలతో కలెక్టర్ క్రాంతి వల్లూరు సమీక్ష





**సంగారెడ్డి బ్యూరో నవభూమి:** చెరుకు సాగు ఖర్చులు గణనీయంగా పెరిగిన కారణంగా చెరుకు పంట సాగు చేసే రైతులకు మద్దతుధర అందించే విధంగా చక్కెర కర్మాగారాల యాజమాన్యాలు రైతులకు సహకరించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు . జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధ్యక్షతన జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం చెరుకు రైతులు, చక్కెర కర్మ గారాల యజమాన్యాలతో వివిధ సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు . చెరుకు మద్దతు ధర, కూలీల కొరత, వాహనాల సౌకర్యాల సమస్యలపై ఈ సమీక్ష లో చర్చించారు . ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం చెరుకు మద్దతు ధరను మేట్రిక్ టన్నుకు (ఎం.టి) రూ. 3682/-గా నిర్ణయించిందని అధికారులు తెలియజేశారు. రైతుల అభిప్రాయం ప్రకారం, 2024-25 సంవత్సరం కోసం షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యాలు మేట్రిక్ టన్నుకు రూ. 4500/- చెల్లించాలన్నరైతుల డిమాండ్‌ను షుగర్ ఫ్యాక్టరీ ల యజమాన్యాల ముందు ఉంచారు. ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతుల సమస్యలను పరిష్కరించేందుకు షుగర్ ఫ్యాక్టరీ మేనేజ్‌మెంట్‌లతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులకు న్యాయం జరిగేలా, పంటకు తగిన ధర అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు తన పంటలకు తగిన లాభాలను పొందాలంటే షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యాలు మరింత చురుకు గా వ్యవహరించాల ని అన్నారు. నేటి పరిస్థితుల్లో సాగు ఖర్చులు గణనీయంగా పెరుగుతున్నాయని, యాజమాన్యాలు తగిన మద్దతు ధరను ప్రకటించాలని సూచించారు. రానున్న కాలంలో చెరకు పంట సాగు,దిగుబడులు తగ్గకుండా ఉండాలంటే షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యాలు ,ఇప్పటి నుండే రైతుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. చెరుకు పంటకు సరైన ధర అందించే విధంగా మద్దతు ధర పెంపు, కూలీల సమస్య, వాహనాల కొరత వంటి అంశాలను పరిష్కరించడం ద్వారా రైతుల భవిష్యత్తు దృఢంగా ఉంటుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. దీంతో రైతులు చెరుకు సాగు మరింత పెంచే అవకాశం ఉందని దీంతో పరిశ్రమలకు కావలసినంత చెరుకు భవిష్యత్తులో సరఫరా అయ్యే అవకాశము ఉందన్నారు. ముఖ్యంగా చెరుకు పంట సాగులో పెట్టుబడులు, విత్తనాలు, ఎరువులు, కూలీల సమస్య, వాహనాల కొరత వంటి అంశాల కారణంగా పంట సాగు ఖర్చులు విపరీతంగా పెరిగిపోయాయి అన్నారు. చెరుకు టన్ను కు కనీసం రూ. 4500/- మద్దతు ధరగా నిర్ణయిస్తేనే రైతులు లాభదాయకంగా వ్యవసాయం చేయగలమని రైతులు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు .షుగర్ ఫ్యాక్టరీ మేనేజ్‌మెంట్‌లకు, కలెక్టర్‌కు వివరించడంతో పాటు, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రానున్న రోజుల్లో చెరుకు రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ సహకారాలు అందించాలని కోరారు . ఈ సమీక్షలో సి డి సి చైర్మన్ రామిరెడ్డి , షుగర్ కేన్ కమిషనర్ రాజశేఖర్ , రైతు సంఘం నాయకులు , గణపతి షుగర్, గాయత్రి షుగర్స్ మాగి , గంగా కావేరి ఆగ్రో ప్రోడక్ట్ ఫ్యాక్టరీ ల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు .

## పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం



**చొప్పదండి, అక్టోబర్ 23 (నవభూమి):** పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా బుధవారం పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ అనే కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా గీతాంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు సంబంధించిన విద్యార్థులను పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి పోలీస్ స్టేషన్లోని విధులు ఎలా నిర్వహిస్తారు ఎలా కేసులు రిజిస్టర్ చేస్తారు అనేది వివరించారు. పోలీస్ స్టేషన్లో ఏ విధమైన రికార్డులు మెయిన్టైన్ చేస్తారు అనేది తుపాకుల గురించి టెక్నాలజీ లో వచ్చిన మార్పుల గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఆపద సమయంలో ఎలా రెస్పాండ్ అవుతారు అనే విషయాలు డయల్ 100 ఏ విధంగా పనిచేస్తుంది అనేది విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వారికి ఉన్న సందేహాలను అడిగి నివృతి చేసుకున్నారు. గీతాంజలి స్కూల్ ప్రిన్సిపల్ లింగరావు,విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## గెస్టు లెక్చరర్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సదానందం గౌడుకు ఘన సన్మానం



**కల్వకుర్తి,అక్టోబర్ 23, (నవభూమిన్యూస్ కల్వకుర్తి ప్రతినిధి):-** తెలంగాణ రాష్ట్ర అతిథి ఆధ్యాపకుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన కల్వకుర్తి కి చెందిన అయిల సదానందం గౌడు ని కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించారు.ఉన్నత విద్యావంతుడు, తెలంగాణ ఉద్యమ నేత, అధ్యాపకుల హక్కుల కోసం నిరంతరం పాటుపడే సదానందం గౌడు ని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించడం న్యాయమైందని ఆనంద్ కుమార్ సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సదానందం గౌడ్ మాట్లాడుతూ ఈ పదవితో నా బాధ్యత మరింత పెరిగిందని ఎదిగిన కొద్దీ ఒదిగి ఉంటు అతిథి అధ్యాపకుల కుటుంబాలకు న్యాయం జరిగే విదంగా కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ మహిళా నేత రేష్మా బేగం,అస్మబేగం,రాంపర్వతాలు, చెన్నకేశవులు,ఎల్లికట్ట మాజీ సర్పంచ్ రాకేష్ , దస్తగిరి,యంగంపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విధులకు ఆటంకం కలిగించిన వారిపై కేసు నమోదు

**కాటారం,అక్టోబర్ 23 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం రాత్రి సుమారుగా రాత్రి 9.30 గంటలకు కాటారం గ్రామానికి చెందిన రామిల్ల కిరణ్,ఉప్పు సంతోష్,దుర్గారావు,రాజ వర్ధన్ అను నలుగురు వ్యక్తులు కాటారం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (ప్రభుత్వ హాస్పిటల్) కు వెళ్లి అక్కడ విదులలో ఉన్న హాస్పిటల్ సిబ్బందిని దగ్గు మందు కావాలని అడుగగా హాస్పిటల్ సిబ్బంది దగ్గు మందు ఇచ్చారు.అయినా కూడా వాళ్ళు అక్కడి నుండి వెళ్ళకుండా ఆ నలుగురు వ్యక్తులు త్రాగిన మత్తులో హాస్పిటల్ సిబ్బంది తో పాటుగా డ్యూటీ డాక్టర్ అయిన మౌనిక ను,స్టాఫ్ నర్సు ను కూడా అసభ్యంగా మాట్లాడుతు,విధుల కు ఆటంకం కల్పించారు.ఇట్టి సంఘటన పై 21.10.24 సోమవారం రోజున డాక్టర్ మౌనిక ఫిర్యాదు మేరకు కాటారం పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేశారు.ఇట్టి కేసు విషయంలో పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి బాధితుల పై చట్ట రీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్ తెలిపారు.

# కురవి దేవాలయ అభివృద్ధికి సహకారాన్ని అందజేస్తాం

- భద్రకాళి సమేత వీరభద్రస్వామిని దర్శించుకోవడం ఆనందంగా ఉంది
- స్వామివారి, అమ్మవారి కృప మా..పైన, ఈ ప్రాంతప్రజలపైన ఎళ్ళవేళలా ఉండాలి








**కురవి అక్టోబర్ 23 నవభూమి:** ప్రజలకు కష్టం వస్తే, అవసరం ఏర్పడితే ఖచ్చితంగా కిసాన్ పరివార్ అండగా నిలుస్తుందని ఆ సంస్థ సీఈవో వివేక్ అన్నారు. బుధవారం భద్రకాళి సమేత వీరభద్ర స్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వారిని స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందించి అర్చనలు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ వీరభద్ర స్వామి ఆలయ అభివృద్ధికి తమ సహకారాన్ని అందిస్తామని ఈ సందర్భంగా వెల్లడించారు. దేవాలయ అధికారులతో మాట్లాడి అభివృద్ధికి కావలసిన సహకారాన్ని కలిసి అడిగి తెలుసుకుంటామని తెలిపారు. దేవుడి కృప తమపై, ఈ ప్రాంత ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని వారిని దేవుడు ఎల్లప్పుడు చల్లని ఆశీస్సులు నిండుగా ఉండాలని ఆయన ఈ సందర్భంగా ఆయన దేవుడిని ప్రార్థించానని తెలిపారు.

# రైతుల ఉసురు పోసుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం

- ఇప్పటికి మెదక్ జిల్లా కేంద్రంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయని వైనం
- కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, రైతులకు టాపర్లు తక్షణమే అందజేయాలి
- బిజెపి జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ విమర్శ



**మెదక్ ప్రతినిధి నవభూమి:** ఒక వైపు అకాల వర్షాల తో రైతులు గోస పడుతుంటే రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఎందుకు ప్రారంభించడం లేదని బిజెపి జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ ప్రశ్నించారు. బుధవారం మెదక్ జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డులో వర్షానికి తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం మద్దతు ధర ప్రకటిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఇప్పటికి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించక పోవడం తో రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు వర్షార్పణం అవుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికి మెదక్ జిల్లా కేంద్రంలో కొనుగోలు కేంద్రం ప్రారంభించలేదని అలాగే పంటను కాపాడుకోవడం కోసం టర్పన్లు సైతం ఇవ్వకపోవడం శోచనీయం అని అన్నారు .రెండు రోజుల్లో కొనుగోలు సెంటర్లు ప్రారంభించని ఎడల టాపర్లు ఇవ్వని ఎడల బిజెపి మెదక్ జిల్లా పక్షాన నిరసన ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఆయన వెంట బీజేపీ రాష్ట్ర నాయకులు మురళీధర్ గౌడ్, బిజెపి మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం ఎల్ ఎన్ రెడ్డి ఓబిసి మోర్చా జిల్లాఅధ్యక్షులు గడ్డం కాశీనాథ్, పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, సీనియర్ నాయకులు రవీందర్ ఓబీసీ మోర్చా నాయకులు నాయకులు శివ తదితరులు ఉన్నారు.

# ముదిరాజ్ కులస్తులను బీసీడీ నంచి బీసీ ఏ మార్చాలి

- బిసి కమిషన్కు వినతిపత్రం అందించిన ముదిరాజ్ సంఘం
- రాష్ట్ర ఉపాధ్యక్షులు అందే బాబయ్య




**షాద్నగర్ నవభూమి ప్రతినిధి :** ముదిరాజ్ కులస్థులను బీసీడీ నుంచి బీసీ ఏ జాబితాలోకి చేర్చాలని ముదిరాజ్ మహ సభ రాష్ట్ర అధ్యక్షులు చెప్పోరి శంకర్ ముదిరాజ్ పిలుపు మేరకు స్టేట్ ఆఫీస్ ఖైరతాబాద్ లో రాష్ట్ర ముదిరాజ్ మహసభ ప్రధాన కార్యదర్శి శివయ్య. సంతోష్ కుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బీసీ కమిషన్ చేర్మెన్ కు వినతిని అందజేశారు. ఈ సందర్భంగా అందే బాబాయ్య మాట్లాడుతూ.. తెలంగాణ ప్రాంతంలో ఎక్కువ జనాభా కలిగిన ముదిరాజ్ కులస్థులను బిసి డి నుంచి ఏ జాబితాలోకి చేర్చాలని కోరారు. ముదిరాజ్ జనాభాలో మత్స్యవృత్తి, తోటల పెంపకం,ఇతర వృత్తులపైన జీవనం కొనసాగిస్తున్నా మిగతా వారు ఇతర వృత్తులపై ఉండి ఆత్యంత పేదరికములో దుర్భరమైన జీవనాన్ని కొనసాగిస్తున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2023 జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికల సమయంలో "అభయహస్తం" లో హామీలు కొంత విశ్వాసాన్ని కలుగజేశాయని, అధికారములోనికి వచ్చి 6 మాసాలు పూర్తయిన సందర్భంగా మా సమస్యల పరిష్కారం చేయాలని కోరారు.తెనుగోళ్లను బి.సి. "డి" నుండి బి.సి. "ఏ" లోకి పునరుద్ధరణ చేసి తక్షణమ్మే బీసీ "ఏ"లో మార్చడం జరగాలని కోరారు. సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం సమస్యను రాష్ట్ర బి.సి కమీషన్ ద్వారా పరిష్కరించడానికి ఆదేశాలు జారీ చేసినందున కమిషన్ కు తగిన ఆదేశాలు జారీ చేసి పై హామీని అమలు చేయాలని కోరారు. బీసీ కమిషన్ సానుకూలంగా స్పందిస్తూలి ముదిరాజ్ కులస్తులను రకరకాల పేర్లతో కావాలి అని కొంతమంది పిలుస్తారు బంటు అని కోలి అని ముత్తారసి అని తెలుగు అని పిల్లుస్తారు కాబట్టి బీసీ కమిషన్ సర్వే కొచ్చినప్పుడు ప్రతి ఒక్కరు ముదిరాజులము అని చెప్పాలని సూచించారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెప్పరి శంకర్ ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంది బాబయ్య రాష్ట్ర ఉపఅధ్యక్షులు బి కే మహేష్ శివయ్య ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి సంతోష్ ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి కుమార్ రాసా వెంకట్ ఈటెల భద్రన్న పద్మ కృష్ణయ్య తదితరులు ముదిరాజ్ సంఘం పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ 5000 రూపాయల ఆర్థిక సాయం



**కల్వకుర్తి,అక్టోబర్ 23,(నవభూమి న్యూస్ కల్వకుర్తి ప్రతినిధి:-** కడ్తాల్ మండలంలోని గానుగుమర్ల తండా గ్రామ పంచాయతీకి చెందిన ఆంగోత్ చందు అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ వెంటనే చందు ఇంటికి చేరుకొని ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం చందు మృతదేహానికి పూలమాలేసి నివాళు లర్పించారు. తదుపరి చందు కుటుంబ సభ్యులకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సేవ్య నాయక్,మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్,గ్రామ కమిటీ అధ్యక్షుడు పాండు నాయక్,మాజీ ఉపసర్పంచ శ్రీను నాయక్,మాజీ వార్డు సభ్యులు శ్రీను నాయక్, బీమాన్ నాయక్,నాయకులు గోపియ్య,కిషన్ నాయక్,మోతిలాల్,సక్రు,పాండు,నాయక్,శంకర్ నాయక్,రాజు,హరియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రేస్ వృద్ధాశ్రమం తనికి చేసిన. జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానిచంద్ర

**సంగారెడ్డి బ్యూరో నవభూమి:** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ , జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానిచంద్ర ఆదేశాల ప్రకారం బుధవారం స్థానిక సంగారెడ్డి గ్రేస్ వృద్ధాశ్రమం వద్ద జాతీయ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ ఆధ్వర్యంలో న్యాయ అవగాహనా సదస్సు తనికి నిర్వహించారు . ఈ తనికి నందు ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ మాట్లాడుతూ సంగారెడ్డి గ్రేస్ వృద్ధాశ్రమం నందు సీనియర్ సిటీజన్ సమస్యలు గురించి తెలుసుకున్నారు. సీనియర్ సిటిజన్ వారికి భోజన సమస్యలు గురించి తెలుసుకున్నారు. వారికి అరోగ్యమైన ఆహారం అందించాలి అని కోరారు. అదే విధంగా ఆరోగ్యం కూడా బాగా చూస్కోవాలని చెప్పారు. న్యాయ వ్యవస్థలో ఎలా ఉండాలో చక్కగా చెప్పారు. అదేవిధంగా వారి యొక్క బాగోగులను కూడా చూడాలని కోరారు.న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించగలరు. ఈ తనికి నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ది. రమేష్ పాల్గొన్నారు.






# విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వం

- జిల్లా కలెక్టరేట్ ముందు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా
- పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలరిషిప్పులను వెంటనే విడుదల చేయాలి
- ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దినాకర్






**మెదక్ ప్రతినిధి నవభూమి-** తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న పిజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లను ప్రభుత్వం వెంటనే విడుదచేయాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దినాకర్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దినాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్స్ ను వెంటనే విడుదల చేయాలనిరింబర్స్మెంట్స్ స్కాలర్షిప్స్ విడుదల చేయకపోవడం వలన విద్యార్థులకు ప్రైవేటు కళాశాల యజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా కళాశాలలతో ప్రభుత్వం చర్చలు జరిపి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయకపోవడంతో సర్టిఫికెట్ల కోసం విద్యార్థులు వారి తల్లిదండ్రుల ఇబ్బందులు, సిబ్బందికి జీతాలు ఇవ్వలేక భవన కిరాయిలు చెల్లించలేక ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమా న్యాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ న్నాయని గత మూడు సంవత్సరాల నుండి ఫీజుబకాయిలు విడుదల కాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక డిగ్రీ కళాశాల యాజమాన్యాలు రాష్ట్రవ్యాప్తంగా ఆయా యూనివర్సిటీ పరిధిలో నిరవధికంగా డిగ్రీ కళాశాలలు బంద్ చేస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైన స్పందించి మౌనం విడి విద్యార్థులు ఇప్పటికే విద్యా సంవత్సరంలో వెనుకబడ్డారని మళ్లీ డిగ్రీ కళాశాలలు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసే వరకు నిరవధికంగా బంద్ చేస్తే విద్యార్థులకు తరగతుల నిర్వహణ, సెమిస్టర్ పరీక్షల నిర్వహణ ఆలస్యమే అవకాశం ఉంటుందని దీనివల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కనే పరిస్థితి ఉందని ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఫీజు బకాయిల విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేస్తుంది అని మాట్లాడిన కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఫీజు బకాయిలు మొత్తం ఒకే సారి విడుదల చేస్తామని చెప్పిన ఆనాటి పీసీసీ అధ్యక్షుడు , నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి పది నెలలు కావస్తున్న ఇప్పటికీ ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిల విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేయడం సరికాదని అనేక రకాల ఖర్చులు చేస్తూ అనేక చెల్లింపులు చేస్తున్న ప్రభుత్వం ఫీజు బకాయిలు విడుదల చేయడంలో చేస్తున్న నిర్లక్ష్యం సరికాదని వెంటనే ప్రభుత్వం డిగ్రీ కళాశాల యాజమా న్యాలతో చర్చలు జరిపి వారికి రియంబర్స్మెంట్ విడుదల చేయడం పై హామీ ఇచ్చి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాపయ్య తో పాటు విద్యార్థులు ఉన్నారు.

# పెండింగ్ డీఏపై మంత్రివర్గంలో నిర్ణయం తీసుకోవాలి

- డీఏను దీపావళి కానుకగా ప్రకటించాలి
- ప్రభుత్వం ఏర్పడి పది నెలలు దాటిన ఉపాధ్యాయుల సమస్యలపై దృష్టి సారించడం లేదు
- రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన డిమాండ్లన్నీ తీర్చాలి
- లేనిపక్షంలో ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలకు దిగుతాం
- TSTTF జిల్లా అధ్యక్షులు భద్రు నాయక్




**నవభూమి బయ్యారం అక్టోబర్ 23-** సుదీర్ఘకాలం పాటు పెండింగ్లో ఉన్న ఐదు కరువు భత్యాపై మంత్రివర్గం దృష్టి సారించి మంజూరు చేయాలని %ఖుఖీ% మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు %వీ%. భద్రు నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ దేశ, రాష్ట్ర, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా గత రెండున్నర సంవత్సరాల నుంచి ఉద్యోగ ఉపాధ్యాయులకి రావాల్సి ఉన్న కరువు భత్యాలను వాయిదా వేసుకుంటూ ఇబ్బందికి గురి చేస్తున్నారని వాపోయారు. ఇక నైనా ఫ్రెండ్లీ ప్రభుత్వంగా చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల మీద దృష్టి సారించి దీపావళి కానుకగా కరువు భత్యాలను విడుదల చేయాలని వారు కోరారు. లేనిపక్షంలో ఇప్పటి నుండి ఉద్యోగ, ఉపాధ్యాయులు ఏకమై వారి వారి సమస్యల మీద పోరాటం చేసేందుకు ప్రత్యక్షంగా ఆందోళన కార్యక్రమాలు చేయడానికి సమయత్తం అవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే

**కల్వకుర్తి, అక్టోబర్ 23, నవభూమి న్యూస్ కల్వకుర్తి ప్రతినిధి:-** నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం తిమ్మనోనిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి అనారోగ్యం తో హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడని తెలుసుకొని వెంటనే ఆస్పత్రికి వెళ్లి రామచంద్ర రెడ్డిని పరామర్శించారు.రామచంద్రారెడ్డి పరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు . అవసరమైతే మెరుగైన చికిత్స అందించి త్వరగా కోలుకునే విధంగా చూడాలని డాక్టర్లని కోరాడు. ఎమ్మెల్యే వెంట సురేందర్ రెడ్డి, సర్పంచి కుమారుడు శ్రీధర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.



# గున్న భీమయ్య యాదవ్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** ఫరూక్నగర్ మండలం ఎలికట్ట గ్రామానికి చెందిన గున్న భీమయ్య యాదవ్ పెద్ద కుమారుడు కాంగ్రెస్ పార్టీ నాయకుడు గున్న మల్లేష్ యాదవ్ ఆకస్మిక మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బుధవారం ఎలికట్ట గ్రామంలోని వారి స్వగృహంలో తండ్రి గున్న భీమయ్య యాదవ్ ను మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పరామర్శించారు. వారి కుమారుడి మృతికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు

# విద్యార్థులకు అవగాహనా కోసం ఓపెన్ హౌస్ ప్రదర్శన





**రామకృష్ణాపూర్ అక్టోబర్ 23 నవభూమి:** పోలీస్ అమరవీరుల దినోత్సవం వారోత్సవాల సందర్భంగా చట్టాలు, ఆయుధాల మీద అవగాహన కోసం పట్టణ ఎస్ఐ రాజశేఖర్ స్థానిక పోలీస్ స్టేషన్లో విద్యార్థులకు ఓపెన్ హౌస్ ప్రదర్శన ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. శాంతిభద్రతల పరిరక్షణ లో పోలీసులు వాడే ఆయుధాలు, ఆధునిక సాంకేత ఆయుధాలతో పాటు వాటి విడి భాగాలు, ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ నెట్‌వర్క్ సిస్టమ్, పోలీస్ కంట్రోల్ రూమ్ పరికరాలు, కమ్యూనికేషన్ మ్యాన్ ప్యాక్ సెట్‌ల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎస్ఐ, పోలీస్ సిబ్బంది విధులు గురించి, రికార్డు ల గురించి, నేరం జరిగిన సమయంలో వివిధ సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ నమోదు, దర్యాప్తు, విచారణ నిందితులను పట్టుకోవడం వారిని గౌరవ కోర్టు ముందు హాజరు పరచడం, వారికి శిక్ష ల గురించి వివరించారు. పోలీస్ శాఖ ఉపయోగిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం గురించి డైల్ 100, బ్లూ క్లోట్స్, పెట్రో కార్ సిబ్బంది విధులు, షీ టీమ్స్ పనితీరు, మహిళా రక్షణ కోసం ఉన్న సాంకేతిక యాప్ ల గురించి, సైబర్ నేరాలపై డైల్ 1930, చైల్డ్ హెల్ప్ లైన్ ఫై అవగాహనా కల్పిచారు.

# కీ.శే కరణం వెంకటేశం సేవలను స్మరించుకుందాం

- 30న మెదక్‌లో జరిగే జయంతి వేడుకలకు ఉమ్మడి జిల్లా ముదిరాజ్‌లు అధిక సంఖ్యలో హాజరు కావాలి
- ముదిరాజ్ పొలిట్ బ్యూరో సభ్యులు నారాయణ



**మెదక్ ప్రతినిధి నవభూమి-** ముదిరాజ్ ముద్దుబిడ్డ కీ"శే"కరణం వెంకటేశం చేసిన సేవలు ఎనలేనివని వారి సేవలనుస్మరించుకునేందుకే జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లుముదిరాజ్ పొలిట్ బ్యూరో సభ్యులు నారాయణ పేర్కొన్నారు.బుధవారం మెదక్ జిల్లా కేంద్రంలోని ముదిరాజ్ మహాసభ జిల్లా జెఎసి అధ్యక్షులు గోపాలకృష్ణ ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ముదిరాజ్ లకు అందించిన స్థల పరిశీలన కోసం ముదిరాజ్ పొలిట్ బ్యూరో సభ్యులు నారాయణ పరిశీల నిమిత్తం వచ్చారు. ఈ ప్రాంతంలో నే ఈ నెల 30న లికీ"శే" కరణం వెంకటేశం జయంతి వేడుకలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అనంతరం ఆయన మాట్లాడుతు ముదిరాజుల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషిచేసినకీ"శే" కరణం వెంకటేశం సేవలను స్మరించుకుం దామన్నారు. ఈనెల 30న ఆయన జయంతిని సందర్భంగా మెదక్ జిల్లా కేంద్రంలో స్మృతి చిహ్నం ఏర్పాటు చేసుకొని జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ జయంతి వేడుకలకు ఉమ్మడి మెదక్ జిల్లా నుండి ముదిరాజ్ కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో హాజరై జయంతి వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. అలాగే ఆయన చేసిన సేవలు ముందు తరం వారికి ఆదర్శం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మహిళా అధ్యక్షురాలు నిర్మల దేవి ముదిరాజ్ ,కరణం వెంకట రవీందర్ ముదిరాజ్, కరణం వెంకట చంద్రశేఖర్ ముదిరాజ్, కరణం శాంత ముదిరాజ్, కన్నం గారి స్వరూప ముదిరాజ్,నాగభూషణం ముదిరాజ్, పొన్నయ్య ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

- తక్షణమే ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు జరగాలి
- భారత ఏకలవ్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు కండేల వెంకటేశ్వర్లు



**మెదక్ ప్రతినిధి నవభూమి-** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్నా గిరిజన ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఏకలవ్య రాష్ట్ర అధ్యక్షులు కండేల వెంకటేశ్వర్లు ఆరోపించారు. బుధవారం మెదక్ జిల్లా కేంద్రంలోని 10 వ వార్డులో కౌన్సిలర్ సుంకయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట అధ్యక్షులు కండేలవెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది మాసాలు గడిచిన నేటికీ గిరిజన అభివృద్ధి, ఆదివాసి ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్ మరియు డైరెక్టర్లను నియమిస్తూ పేద ఏకలవ్య కులవృత్తులను ప్రోత్సహించేలా ప్రత్యేక చొరవ చూపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనం పుల్లయ్య రాష్ట్ర నాయకులు కండేల శంకరయ్య, వనం పుల్లయ్య కండెల గంగాధర్, వనం పాపయ్య ,మహిళా అధ్యక్షురాలు వనం కావేరి, వనం వెంకటమ్మ పుల్లమ్మ తో పాటు తదితరులు ఉన్నారు

# ఉమ్మడి జిల్లా కేంద్రాలలో నిర్వహించే సదస్సుకు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలి

- రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ నిరంజన్ గౌడ్





**నవభూమి న్యూస్ ఆసిఫాబాద్ అక్టోబర్ 23, 2024 :** ఉమ్మడి జిల్లా కేంద్రాలలో అన్ని కులాల ప్రతినిధులు, అధికారులతో నిర్వహించే సదస్సుల కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ నిరంజన్ గౌడ్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి వెనుకబడిన తరగతుల కమిషన్ కార్యాలయం నుండి కమిటీ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మీ రంగు, సభ్య కార్యదర్శి బాల మాయాదేవి లతో కలిసి జూమ్ మీటింగ్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారులు, ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా కేంద్రాలలో కుల సమగ్ర సర్వేపై సదస్సులను నిర్వహించడం జరుగుతుందని, ఈ సదస్సుకు జిల్లాలోని అన్ని కులాల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులను ఆహ్వానించాలని, సదస్సు విజయవంతంగా నిర్వహించేందుకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్, జిల్లా సంక్షేమ అధికారి సజీవన్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనకు కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా కేంద్రమైన ఆదిలాబాద్ లో ఈ నెల 28న వెనుకబడిన తరగతుల కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించే సదస్సు జిల్లాలోని అన్ని కులాల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, శాసనమండలి సభ్యులు, అసెంబ్లీ నియోజకవర్గాల శాసనసభ్యులు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సదస్సు విజయవంతం చేసే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైకి శుభాకాంక్షలు తెలిపిన మండల టిఎస్ఎస్ సింగల్ విండో డైరెక్టర్ పానగంటి. లక్ష్మణ్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 23 (నవభూమి):** భీమారం మండల కేంద్రంలో నూతన ఎస్సై గా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై కే. శ్వేత ను మండల టి.ఎస్.ఎస్ సింగిల్ విండో డైరెక్టర్ పానుగంటి లక్ష్మణ్, మండల కోఆప్షన్ మెంబర్ బాబర్ ఖాన్ లు మర్యాదపూర్వకంగా కలిసి జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు యూత్ నాయకులు ప్రకాష్, శ్రీను మరియు యువకులు నాయకులు పాల్గొన్నారు.

## రైతు భరోసా తిరిగి పునరుద్ధ రించేదాకా బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుంది

### బీఆర్ఎస్ పార్టీ నాయకులు, బాదేపల్లి ఫ్యాక్స్ చైర్మన్ పాలెం సుదర్శన్ గౌడ్



**జడ్చర్ల నవభూమి ప్రతినిధి :** రైతు భరోసాను తిరిగి అమలు చేయడంలో కాంగ్రెస్ సర్కార్ పూర్తిగా విఫలమైందని, బీఆర్ఎస్ సర్కార్ రైతుల కోసం చేపట్టిన పథకాలన్నింటినీ కాంగ్రెస్ ఒక్కొక్కటిగా రద్దు చేస్తుందని, రైతు భరోసా ఎత్తివేత కూడా ఇందులో భాగమేనని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, బాదేపల్లి ఫ్యాక్స్ చైర్మన్ పాలెం సుదర్శన్ గౌడ్ ఎద్దేవా చేశారు. రైతు భరోసా ఎత్తివేతను నిరసిస్తూ ఆయన మాట్లాడారు. గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతు భీమా, చెరువుల ప్రక్షాళన లాంటి ఎన్నో కార్యక్రమాలను చేపట్టిందన్నారు. కానీ అధికారంలోకి వస్తూనే రైతు భరోసాను ఎత్తివేసిన కాంగ్రెస్ ప్రభుత్వం మిగతా పథకాలను కూడా నీరుగారిచే ప్రయత్నం చేస్తుందన్నారు. ఎన్నికలకు ముందు ప్రభుత్వం 420 హామీలు ఇచ్చిందని, ఇప్పటిదాకా ఒక్క హామీని కూడా నెరవేర్చలేకపోయిందని స్పష్టం చేశారు. అటు రైతులను మోసం చేస్తూ, ఇటు సామాన్య ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తూ ప్రభుత్వం అందరిని కష్టాల వైపు నడిపిస్తుంది పేర్కొన్నారు. మూసి ప్రక్షాళన పేరిట ప్రస్తుతం మరో రాజకీయానికి కాంగ్రెస్ తెరలేపిందని పాలెం సుదర్శన్ గౌడ్ పేర్కొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని ద్విచక్రవాహన దారుడి మృతి



**పాపన్నపేట-నవభూమి:** గుర్తు తెలియని వాహనం ఢీ కొని ద్విచక్ర వాహన దారుడు మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన పాపన్నపేట ప్రభుత్వ దవాఖాన వద్ద బుధవారం చోటుచేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ సమాచారం మేరకు వివరాలు ఇలా... యూసుఫ్ పేట గ్రామానికి చెందిన మహమూద్ మియా (65) బుధవారం యూసుఫ్ పేట నుండి తన ద్విచక్ర వాహనంపై సంతకు కూరగాయల కోసం పాపన్నపేటకు వెళుతున్న క్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద వెనక నుండి వచ్చిన గుర్తు తెలియని వాహనం కొట్టడంతో కిందపడిన మహమూద్ మియాపై నుండి ఆపకుండా వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు వెంటనే పాపన్నపేట ఎస్ఐకి ఇవ్వడంతో సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

# పోలీసుల సేవలు, త్యాగాల మరువలేనివి

- విద్యార్థులకు ఆయుధాల వినియోగంపై అవగాహన
- అత్యవసర సమయంలో 100కు డయల్ చేయాండి
- ఓపెన్ హౌస్ కార్యక్రమాలతో యువతలో దేశభక్తిని పెరుగుతుంది
- విద్యార్థుల ప్రవర్తన విద్యార్థి దశ నుండే మెరుగు పడుతుంది
- చెడు మార్గం వైపు వెళ్లకుండా మంచిగా చదువుకుంటారు
- బయ్యారం, గార్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి కుమార్





**నవభూమి అక్టోబర్ 23 బయ్యారం-** మహబూబాబాద్ జిల్లా ఎస్పీ రామ్నాథ్ కేకన్ ఆదేశాల మేరకు పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా బయ్యారం పోలీస్ స్టేషన్ లో ఎస్సైలు కోగిల తిరుపతి, జినత్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బయ్యారం గార్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ హాజరై స్థానిక జూనియర్ కాలేజ్ విద్యార్థిని విద్యార్థులకు పోలీసులు వినియోగించే ఆయుధాలు, సాంకేతిక వినియోగం, షి టీం, భరోసా, విభాగాల విధులు, ప్రజల రక్షణలో పోలీసుల సేవలు మరియు వారి త్యాగాల గురించి క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. అనంతరం వారు విద్యార్థులతో మాట్లాడుతూ అత్యవసర సమయంలో 100 కు డయల్ చేయాలని, ఇలాంటి ఓపెన్ హౌస్ కార్యక్రమాల ద్వారా ప్రజలలో, యువతలో దేశభక్తి భావాన్ని పెంపొందించేందుకు, పోలీసు శాఖపై అవగాహన పెంచేందుకు దోహదపడతాయని, అదేవిధంగా విద్యార్థుల ప్రవర్తన విద్యార్థి దశ నుండే మెరుగు పడుతుందని,మత్తు పానీయాలకు అలవాటు పడకుండా మరియు చెడు మార్గం వైపు వెళ్లకుండా మంచిగా చదువుకుంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, పోలీస్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు

### జర్నలిస్టు కుటుంబాన్ని ఆదుకున్న

# సీఈవో వివేక్‌ను అభినందించిన కురవి జర్నలిస్టులు

- కిసాన్ పరివార్ సంస్థకు ప్రత్యేక ధన్యవాదాలు.
- జర్నలిస్టు కుటుంబాన్ని ఆదుకోవడం పట్ల చిరు సన్మానం.
- జర్నలిస్టులకు మరిన్ని సేవలు చేస్తానని కితాబు.
- ధన్యవాదాలు తెలిపిన కురవి జర్నలిస్టు మిత్రులు



**కురవి అక్టోబర్ 23 నవభూమి:** ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర గాయాల పాలైన డోర్నకల్ జర్నలిస్టు బాణోతు సక్రాం నాయక్ తీవ్రంగా గాయపడటంతో ఆ బాధిత కుటుంబానికి కిసాన్ పరివార సంస్థ సీఈవో వివేక్ ఆర్థిక సహాయం చేయడం పట్ల హర్షిస్తూ కురవి మండల జర్నలిస్టులు బుధవారం ఆయన పర్యటనలో భాగంగా చిరు సన్మానం చేశారు. ఈ సందర్భంగా సంస్థ సీఈవో వివేక్ కు జర్నలిస్టులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తమ సంస్థ తరపున ఆపదలో ఉన్న జర్నలిస్టులకు తప్పక సహాయ అర్థం అందిస్తామని ఈ సందర్భంగా వెల్లడించారు. తాము చేసేది సమాజ సేవలో భాగంగా మాత్రమేనని ఇంకా చేయాల్సింది మరింత మిగిలి ఉందని వెల్లడించారు. దీంతో వారికి పలువురు అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు చిత్తూర శ్రీనివాస్, దాదుల నియంత్రణ కమిటీ కో కన్వీనర్ బేతమల్ల సహదేవ్, మండల అధ్యక్షుడు గుంటి సురేష్, ప్రధాన కార్యదర్శి తేజావత్ ప్రమోద్ నాయక్, ఉపాధ్యక్షుడు గండమల రోశయ్య, కోశాధికారి ఆమేడ నాగరాజు, కార్యవర్గ సభ్యులు వెంకన్న, కొప్పుల శ్రీనివాస్, పుణ్యబోయిన సురేందర్, ఉపేందర్, నాగేశ్వర్ రావు, మండల ప్రధాన కార్యదర్శి మడ్డి వీరన్న, వేణు తదితర జర్నలిస్టు మిత్రులు పాల్గొన్నారు

### తెలంగాణ బీసీ మహాసభ రాష్ట్ర

# ప్రధాన కార్యదర్శిగా మనపాటి ప్రదీప్ కుమార్

**షాద్ నగర్ నవభూమి ప్రతినిధి :** తెలంగాణ బిసి మహా సభ రాష్ట్ర అధ్యక్షుడు మెట్టుకాడి శ్రీనివాస్ చేతుల మీదుగా బిసి మహా సభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా షాద్ నగర్ కు చెందిన మానపాటి ప్రదీప్ కుమార్ ను నియమించారు. ఎంతో నమ్మకంతో బిసి మహా సభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా నియమించినందుకు తన వంతు బాధ్యత ను బిసి అభ్యున్నతికీ సమర్ధవంతంగా నిర్వహిస్తాను అని తెలిపారు. బిసి మహా సభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు మానపాటి ప్రదీప్ కుమార్ బిసి మహా సభ రాష్ట్ర అధ్యక్షుడు మెట్టుకాడి శ్రీనివాస్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి మహా సభ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కటికే కృష్ణజీ , యువత విభాగం షాద్ నగర్ నియోజకవర్గ కన్వీనర్ శ్రీధర్ వర్మ , సాంస్కృతిక విభాగం జిల్లాలోని అధ్యక్షుడు వేణు గోపాల్, నందిగామ మండల కన్వీనర్ యాదయ్య , యువత కార్యవర్గ సభ్యులు గుడాల గిరిబాబు బిసి నాయకులు మల్లేష్ పాల్గొన్నారు.



## దీపావళి పాముకాటు గంగమ్మ జాతర అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా క్రికెట్ టోర్నమెంట్



**వీపనగండ్ల అక్టోబర్ 24 నవభూమి-** వీపనగండ్ల మండల కేంద్రంలో దీపావళి పాముకాటు గంగమ్మ జాతర సందర్భంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రారంభం కానున్నాయి, వనపర్తి జిల్లా వీపనగండ్ల మండల కేంద్రంలో జూపల్లి రత్నగిరి మైదానంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వేస్తున్నట్లు అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తెలిపారు. అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మాట్లాడుతూ,, దీపావళి పాముకాటు గంగమ్మ జాతర సందర్భంగా వీపనగండ్ల మండల కేంద్రంలో క్రీడాకారుల కోసం ప్రతి సంవత్సరం అనేక పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడా పోటీల్లో పాల్గొనడానికి ఉమ్మడి జిల్లాలో క్రీడాకారులు సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు, 9493207060, 8995191437, 817977 3825, 7095064638, ఆసక్తి గల క్రీడాకారులు ఫోన్ చేయవచ్చని అంబేద్కర్ యువజన సంఘం ఆర్గనైజర్ కమిటీ.

## ముదిరాజ్ కులస్తులను బీసీడీ నంచి బీసీ ఏలోకి మార్చాలి

### బీజేపీ మండల అధ్యక్షులు కావాలి రామకృష్ణ



**రాజాపూర్ నవభూమి ప్రతినిధి :** ముదిరాజ్ కులస్థులను బీసీడీ నుంచి బీసీ ఏ జాబితాలోకి చేర్చాలని రాజాపూర్ మండల బీజేపీ అధ్యక్షులు కావాలి రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రాంతంలో ఎక్కువ జనాభా కలిగిన ముదిరాజ్ కులస్థులను బిసి డి నుంచి ఏ జాబితాలోకి చేర్చాలని కోరారు. ముదిరాజ్ జనాభాలో మత్స్యవృత్తి, తోటల పెంపకం,ఇతర వృత్తులపైన జీవనం కొనసాగిస్తున్నా మిగతా వారు ఇతర వృత్తులపై ఉండి అత్యంత పేదరికములో దుర్భరమైన జీవనాన్ని కొనసాగిస్తున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2023 జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికల సమయంలో "అభయహస్తం" లో హామీలు కొంత విశ్వాసాన్ని కలుగజేశాయని, అధికారములోనికి వచ్చి 6 మాసాలు పూర్తయిన సందర్భంగా మా సమస్యల పరిష్కారం చేయాలని కోరారు.తెనుగోళ్లను బి.సి. "డి" నుండి బి.సి. "ఏ" లోకి పునరుద్ధరణ చేసి తక్షణమ్నే బీసీ "ఏ"లో మార్చడం జరగాలని కోరారు. సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం సమస్యను రాష్ట్ర బి.సి కమీషన్ ద్వారా పరిష్కరించడానికి ఆదేశాలు జారీ చేసినందున కమిషన్ కు తగిన ఆదేశాలు జారీ చేసి పై హామీని అమలు చేయాలని సూచించారు. బీసీ కమిషన్ సర్వే కొచ్చినప్పుడు ప్రతి ఒక్కరు ముదిరాజులము అని చెప్పాలని సూచించారు.

## హ్యాపీ బర్త్ డే టూ యూ 'మధు'

### జర్నలిస్టు మధుకు శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ జర్నలిస్టులు



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** కొత్తూరు మండల సీనియర్ జర్నలిస్ట్ మధుసూదన్ గౌడ్ జన్మదినం సందర్భంగా షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టులు ఎండి ఖాజాపాషా (కేపి), రాఘవేందర్ గౌడ్ శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువాతో మధును సన్మానించి ఆశీర్వదించారు. జర్నలిజన్లో ఎప్పటికప్పుడు తాజా సమాచారాన్ని అందిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తూ ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు కూడా జర్నలిస్టు తరపున చేపడుతూ చిన్నవాడైన ఎంతో పరిణీతితో వ్యవహరిస్తూ వస్తున్న మధుసూదన్ గౌడ్ ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు.

# చట్టాలపై విద్యార్థి దశ నుండే అవగాహన కలిగి ఉండాలి

- నూతన చట్టాలపై అవగాహన కల్పించిన సీఐ సర్వయ్య.
- సైబర్ నేరాలపై విద్యార్థులు ప్రత్యేక అవగాహన కలిగి ఉండాలి
- ఫింగర్ ప్రింట్, క్లూస్ టీం, షీ- టీం, భరోసా కేంద్రాల నిర్వహణపై అవగాహన






**కురవి అక్టోబర్23 నవభూమి:** విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య కురవి పోలీస్ స్టేషన్ కు వచ్చిన విద్యార్థులకు బుధవారం అవగాహన కల్పించారు.పోలీసుఅమరవీరుల సంస్మరణదినం వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని కురవి పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యార్థులకు చట్టాలపై సీఐ సర్వయ్య అవగాహన కల్పించారు. ఆయుధాల గురించి,పోలీసు చట్టాల గురించి,సీసీ కెమెరాల వల్ల కలిగే ఉపయోగాల గురించి,డాగ్ స్క్వాడ్,ఫింగర్ ప్రింట్ డివైస్, ట్రాఫిక్ ఎక్విప్మెంట్, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలపై సైబర్ నేరాల గురించి వివరించారు.పోలీసులు ఉపయోగిస్తున్న ఆయుధాల గురించి, ఏకే 47,ఎస్-ఎల్ఆర్, కార్బన్,9ఎంఎం పిస్తోల్,బీడీ టీమ్,ఫింగర్ ప్రింట్,క్లూస్ టీమ్,షీటీమ్,భరోసా,కమాండ్ కంట్రోల్ రూమ్ సీసీ కెమెరాలు,రోడ్డు ప్రమాదాలు స్పీడ్ లేజర్ గన్,ట్రాఫిక్ రూల్స్,గంజాయి ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన కిట్,డాగ్ స్క్వాడ్స్,సైబర్ క్రైమ్ తదితర స్టాల్స్ ఏర్పాటు చేసి సంబంధిత అధికారులు సిబ్బంది విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు.వారితోపాటు ఏఎస్ఐ సదయ్య,పోలీస్ సిబ్బంది అనిత తదితరులు పాల్గొన్నారు.

# ఆ అధికారులు నన్ను అవమానిస్తున్నారు..!

- షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు ఆవేదన
- పలు శాఖల అధికారులది .. ఇదేం పద్ధతి..?
- విద్యుత్, ఇరిగేషన్, ఆర్ అండ్ బి శాఖల నిర్లక్ష్యంపై అసంతృప్తి
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారికి ఫిర్యాదు
- టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు



**షాద్ నగర్ నవభూమి ప్రతినిధి :** ప్రజా అవసరాలకు సంబంధించిన నీటిమనులను ధ్వంసం చేస్తుంటే వాటిపై పలు దఫాలు ఫిర్యాదు చేసిన అధికారులు తప్పుడు నివేదికలు సమర్పించి చేతులు దులుపుకుంటున్నారని,
అధికారులు ప్రభుత్వం ఇచ్చిన ఫోన్ నుండి జవాబు ఇవ్వకుండా తనలాంటి బాధ్యతగల ఓ మాజీ శాసనసభ్యుడిని నిర్లక్ష్యంగా అవమానపరిచినందున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు నియామావళిని ఉల్లంగిస్తున్న వారిపై చర్య తీసుకోవాలని టిడిపి రాష్ట్ర పోలీట్ బ్యూరో సభ్యులు, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే "బక్కని నర్సింలు" తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారికి లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. బుధవారం ఫిర్యాదు ప్రతిని స్థానిక మీడియాకు విడుదల చేశారు. షాద్ నగర్ నియోజక వర్గం సముద్ర మట్టానికి ఏత్తేన ప్రదేశంలో ఉన్నదని ప్రజలు సాగునీరు త్రాగునీరు, కేవలం వర్షాదారం పై అదారపడి జీవిస్తున్నారు. ప్రస్తుతం చేరువులు, కుంటలు, పాటు కాలువలు కబ్జాలకు గురి అవుతుండగా నీటి పారుదల శాఖ, రేవిన్యూ శాఖ మౌనం వహిస్తున్నారని ఫిర్యాదులో ఆరోపించారు. ఫరుఖ్ నగర్ మండలం లింగారెడ్డి గూడ కాన్గుల కుంట పరిదిలో నరసింహ ముర్తి అనే వ్యక్తి కల్వర్టుకు అడ్డంగా గోడ నిర్మించగా రోడ్డు భవనాల శాఖ, నీటి పారుదల శాఖ, రేవిన్యూ శాఖ మూడు శాఖలు కలిసి జాయింట్ ఇన్స్ పెక్షన్ రిపోర్డు వాస్తవాలకు వ్యతిరేకంగా ఇచ్చి సదరు నరసింహముర్తికి అనుకూలంగా వరదనీటిని అర్.అండ్.బి స్థలం నుండి కాలువ తీసి విడుదల చేశారని పేర్కొన్నారు. నేటికి అక్రమ నిర్మాణాలు యాదాతదంగా ఉండగా అదికారులు స్పందించడం లేదని, అదేవిధంగా ఎలికట్ట గ్రామ శివారులో లాడోని చెరువు నుండి వర్షాకాలంలో వాగు ప్రవహిస్తుందనీ, వాగు ద్వారా వచ్చే వరదనీరు ఫరుఖ్ నగర్ శివారులో బొబ్బలి చేరువు, అప్పారెడ్డి గూడ, నందిగాం, గ్రామాల నుండి నర్సప్ప గూడ చెరువు నుండి హిమయత్ సాగర్ కు చేరుతుందని తెలిపారు. విద్యుత్ శాఖ వారు నీటి పారుదల శాఖ నుండి అనుమతి లేకుండా బఫర్ జోన్లో లైన్ పాతగా వర్షాకాలంలో సదరు లైను కోట ట్టకోపోయిందనీ, గత అక్టోబర్ 7న విద్యుత్ శాఖ వారు తిరిగి లైన్ పాతుచుండగా స్థానిక రైతుల ఫిర్యాదు మేరకు తానే స్వయంగా వేల్లి వాగు పరిదిలో స్థంబాలు పాతకండి మోదట ఇరిగేషన్ వారిని పంప్రదించి పని ప్రారంబించండి అనగా విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ శ్యాంసుందర్ రెడ్డి తాత్కాలికంగా పనులు నిలిపి మళ్ళీ రాత్రి వేళలో స్థంబాలు పాతి లైను వేసారని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమార్ కి లేఖలో ఫిర్యాదు చేశారు. కారణం తెలుసుకోవాడానికి ప్రయత్నించగా విద్యుత్ శాఖ డివిజినల్ ఇంజనీర్ మరియు ఎ.డి మరియు ఎ.ఇ ఫోన్ ఏత్తడం లేదనీ, పై అధికారులు ప్రభుత్వం ఇచ్చిన ఫోన్ నుండి ప్రజలకు జవాబు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా అవమానపరిచినందున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు నియామావళిని ఉల్లంగిస్తున్న వీరిపై చర్యతీసుకోవాలని కోరుచున్నాను అంటూ ప్రభుత్వానికి బక్కని నర్సింలు లేఖ రాశారు. అధికారులపై చర్యలు తీసుకోకపోతే సదర్ అధికారులపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని బక్కని హెచ్చరించారు.

# ఇంజనీరింగ్ కాలేజ్‌గా మారనున్న మారేడ్పల్లి పాలిటెక్నిక్ కాలేజ్

**కంటోన్మెంట్ , నవభూమి ప్రతినిధి, అక్టోబర్ 23 :** కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని ఈస్ట్ మాడిపల్లిలో ఉన్న ప్రతిష్టాత్మకంగా పాలిటెక్నిక్ కాలేజ్ త్వరలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజ్ గా మారనుంది . కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ ఇదే అంశం పైన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తో చర్చించి ఆమోదముద్ర వేయించుకున్నారు . దీనికి సంబంధించిన కార్యాచరణ కోసం రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశుని కలిసి మెమొరన్నం సమర్పించారు . వచ్చే విద్యా సంవత్సరం నుండి మారేడుపల్లి పాలిటెక్నిక్ కళాశాలను నూతన ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలకు మారుతుంది . ఈ మేరకు కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## దశదినకర్మలో సంతాపం తెలియజేసిన నాయకులు





**రాయపర్తి అక్టోబర్ 23 (నవభూమి ):** మండల కేంద్రంలో అల్లాడి సతీష్ గారి తండ్రి అల్లాడి చంద్రమౌళిలి, మైస రమేష్ గారి భార్య మైస జయలక్ష్మిలి గార్లు ఇటీవలే మరణించగా వారి దశ దిన కర్మలో పాల్గోని వారి చిత్రపటాలకు పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య ముద్రబోయిన సుధాకర్ వేణు సత్యనారాయణ సతీష్ చందర్ పాల్గొన్నారు

## తీగపూర్ గ్రామంలో బిజెపి సభ్యత్వ నమోదు

### హాజరైన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** కొత్తూరు మండలం తీగపూర్ గ్రామాల్లో బిజెపి మండల జనరల్ సెక్రటరీ కుమార్ ఆద్వర్యంలో బిజెపి సభ్యత్వం కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబాయ్య హాజరై సభ్యత్వం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమం మండల అధ్యక్షులు మంగలి రమేష్, సభ్యుత ప్రముఖ్ బావడ్ల మాణిక్యం, గణేష్ మహేందర్ రెడ్డి, శ్రీశేలం శివలింగం గోవర్ధన్, లక్ష్మణ్, మహేందర్ రవి, సాయికిరణ్ మధు పాల్గొన్నారు.

## విధుల నిర్లక్ష్యంపై జిల్లా వైద్యాధికారి కి పిర్యాదు

**కాటారం,అక్టోబర్ 23 నవభూమి ప్రతినిధి:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కాటారం డాక్టర్ మౌనిక పై కాటారం మండల బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి జోడు శ్రీనివాస్,బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి బుధవారం రోజున జిల్లా వైద్యాధికారి కి వినతి పత్రం అందజేశారు.ఆసుపత్రికి వచ్చే రోగులకు సబ్ సెంటర్ డాక్టర్ లతో,స్టాప్ నర్స్ లతో వైద్యం చేయిస్తూ విధులకు డుమ్మా కొడుతుందని,ఏదో ఒక సమయంలో గంట సేపు వస్తూ వెళ్తుందని, మండలం లోని 24 గ్రామ పంచాయతీ ల నుండి నిత్యం కాటారం ప్రభుత్వ హాస్పిటల్ కు ప్రజలు వస్తూ ఉంటారని,ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తుంది అని,ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతుందని జిల్లా వైద్యాధికారి కి పిర్యాదు చేసారు.విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మౌనిక పై చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు

### రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల

## చైర్మన్ గా ‘వీర్లపల్లి శంకర్’ ప్రమాణ స్వీకారం

- శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు హాజరు
- చైర్మన్ వీర్లపల్లి శంకర్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన అసెంబ్లీ, శాసనసభ స్పీకర్





**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ గా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రమాణ స్వీకారం చేశారు. బుధవారం హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు తదితరులు ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేత చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేయించారు. చైర్మన్ వీర్లపల్లి శంకర్ కు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. నిష్పక్షపాతంగా తనకు కేటాయించిన ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ పదవిని బాధ్యతాయుతంగా నిర్వహిస్తానని వాగ్దానం చేశారు. సుమారు 60 ప్రభుత్వ రంగ సంస్థల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని అన్నారు. తనకు చైర్మన్ పదవిని అప్పజెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి సర్వదా కృతజ్ఞుడిగా ఉంటానని తనపై పెట్టిన గురుదరమైన బాధ్యతలను నిష్పక్షపాతంగా నిర్వహిస్తానని అన్నారు.

## శభాష్ టీకు నాయక్

- పిచ్చి మొక్కలు, గడ్డి తొలగిస్తుండడం పట్ల తాండవాసుల హర్షం
- నాలుగో రోజు కూడా మిషన్తో శుభ్రపరచినట్లు వెల్లడి





**రాజాపూర్ నవభూమి ప్రతినిధి :** గత నాలుగు రోజులుగా తండాకు వెళ్లే రహదారికి ఇరువైపులా పెరిగిపోయిన పిచ్చి మొక్కలు, గడ్డిని తొలగిస్తున్న టికు నాయక్, సంతోష్ నాయక్ లను శభాష్ అంటూ పలువురు గ్రామస్తులు అభినందిస్తున్నారు. బుధవారం కూడా పరిశుభ్రత కార్యక్రమంను కొనసాగించినట్లు తెలిపారు. వర్షాకాలం కావడంతో నర్సింగ్ నాయక్ తండా గ్రామం నుంచి రాజాపూర్ మండల కేంద్రం వరకు ఉన్న మట్టి రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగిపోయి రాకపోకలకు తీవ్ర ఆటంకంగా మారాయని పేర్కొన్నారు. ఎవరు పట్టించుకోక పోవడంతో టీకు నాయక్ స్పందించి ముందుకు వచ్చారు. కారు, బైక్ ఇతర వాహనాలు క్రాసింగ్ కావడానికి ఇబ్బందిగా ఉందని, అవతల వచ్చే వాహనాలు కనబడక మొక్కలు అడ్డుగా రావడంతో ఎప్పుడూ ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని గ్రామస్తులు ఇబ్బందులకు గురయ్యేవారని తెలిపారు. గ్రామస్తుల ఇబ్బందులను చూడలేక గత నాలుగు రోజుల నుండి తండాకు చెందిన మరో యువకుడు సంతోష్ తో కలిసి సొంత డబ్బులతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చూడడం జరిగిందన్నారు.

## బంజారాల ‘గోర్ బోలి’ భాషను 8వ షెడ్యూల్లో చేర్చాలి

- ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు, రాంబల్ నాయక్
- గోర్ బోలి 8వ షెడ్యూల్లో చేరిస్తే 25 లక్షల బంజారాలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి
- చేవెళ్ల డిక్లరేషన్‌లోని ఎస్టీ హామీలను సీఎం రేవంత్ రెడ్డి వెంటనే నెరవేర్చాలి
- రాష్ట్రంలోని 10 యూనివర్శిటీలలో కనీసం రెండు వీసీలు బంజారాలకు కేటాయించాలి



**హైదరాబాద్ 23 అక్టోబర్ (నవభూమి ప్రతినిది)-** దేశవ్యాప్తంగా 12 కోట్లకు పైగా జనాభా కలిగిన బంజారాలను ఏకతాటిపై నడిపిస్తున్న “గోర్ బోలి” భాషను రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చాలనే ప్రధాన డిమాండ్ తో లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సమితి అధ్యక్షులు మూడావత్ రాంబల్ నాయక్ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌరబోనిని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చడం ద్వారా సుమారు 25 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించినట్లు అవుతుందని తద్వారా బంజారాలకు సరైన న్యాయం చేకూరుతుందని తెలియజేశారు. కనీసం 50 పైగా నియోజకవర్గాలలో గెలుపు ఓటములను ప్రభావితం చేయగలిగిన జనాభాతో బంజారా లు ఉన్నారని ఏ పార్టీ లేదా ప్రభుత్వం బంజారాలను విస్మరిస్తుందో వారికి తప్పక గుణపాఠం నేర్పిస్తామని ముడావత్ రాంబల్ నాయక్ సవాల్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో చేవెళ్ల డిక్లరేషన్ లో పొందుపరిచిన విధంగా ఎస్టీల హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో లంబాడి కులానికి రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాల పట్ల వక్తలు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో రెండు యూనివర్సిటీలకు బీసీలుగా బంజారా లు ఉండగా ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 10 యూనివర్సిటీలకు కనీసం ఒక యూనివర్సిటీ కి కూడా బంజారాలకు విసిగా అవకాశం ఇవ్వకపోవడాన్ని రౌండ్ టేబుల్ సమావేశం ముక్తకంఠంతో నిరసన తెలియజేసింది.